**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : జూన్ 25, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : పేద రైతులకు నష్టం కలిగించే దేవాదాయశాఖ జి.వోనెం. 425 ను ఉపసంహరించుకోవాలని కోరుతూ...**

రాష్ట్రంలో ఉన్న సుమారు 3.60 లక్షల ఎకరాల దేవాలయ భూములను కౌలుకు ఇవ్వడానికి విధి విధానాలతో దేవాదాయశాఖ జి.వోనెం. 425 ను (09.11.2015న) జారీ చేసింది. ఈ జి.వో అమలువల్ల తమకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని కౌలుదార్లంతా ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేవాలయ భూములు కేవలం హిందువులకు మాత్రమే ఇస్తామని, ఇతర మతస్తులు అనర్హులని ప్రభుత్వం పేర్కొనడం సరైనది కాదు. ఎండోమెంట్ చట్టం (1987), గతంలో వున్న రూల్స్ ప్రకారం రెండున్నర ఎకరాల మాగాణి లేదా ఐదు ఎకరాల మెట్ట లోపల సాగుచేసే పేదలంతా దేవాలయ భూములను కౌలు చేయడానికి అర్హులే.

రాష్ట్రంలో లక్షలాదిమంది పేదరైతులు దేవాలయ భూములను తరతరాలుగా సాగుచేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. గతంలో లేని విధంగా కౌలు కాలాన్ని మూడు సంవత్సరాలకు పరిమితం చేయడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పేదలు “ల్యాండ్ లెస్ పూర్” సర్టిఫికేట్లు సమర్పించమనడం సరైంది కాదు. మార్కెట్‌లో వున్న కౌలు ధరను కనీస కౌలుగా నిర్ణయించడం, సంవత్సరం కౌలు మొత్తాన్ని ముందుగానే నగదు రూపంలో చెల్లించడం సామాన్య పేద సాగుదార్లకు సాధ్యంగానిది. ఫలితంగా ఇప్పటివరకు సాగుచేస్తున్న పేదలంతా ఈ భూములనుండి వైదొలగాల్సి వస్తుంది. ఈ నిబంధనలు అమలు జరిగితే ధనికులు మాత్రమే బినామీ పేర్లతో ఈ భూములు చేజిక్కించుకోవడానికి అవకాశం వుంది.

అందువల్ల అసంబద్ధ నిబంధనలతో కూడిన జి.వోనెం. 425 ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. గతంలో ఉన్న విధంగానే దేవాలయ భూములను పేద సాగుదార్లకు కౌలుకిచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి